రైతులకు గిట్టుబాటు ధర అందించాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిల్లర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 13 : రైతులు పండించిన ధాన్యానికి మిల్లర్లు గిట్టుబాటు ధర అందించి చేయూత నివ్వాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం ధర, దిగుమతి విషయంలో రైతులను ఇబ్బందికి గురి చేయొద్దన్నారు. రైతులకు, ట్రాక్టర్స్ డ్రైవర్లకు ఇబ్బందులు లేకుండా ఏ సమయంలో వచ్చినా ధాన్యం దిగుమతి చేసుకునేలా మిల్లర్లు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ బండారు కుశలయ్య, భోగవెల్లి వెంకటరమణచౌదరి, గుడిపాటి శ్రీనివాస్, రేపాల అంతయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాస్

మాడ్గులపల్లి, మార్చి 13 : ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నారాయణపురం, ధర్మాపురం, గ్యారకుంటపాలెం, మాచనపల్లిలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. గత సంవత్సరం చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చంద్రమ్మ, లలిత, మంగమ్మ, లక్ష్మి, ఎల్లమ్మ, సుక్కమ్మ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

నందికొండ : పైలాన్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకాయమ్మ

నందికొండ, మార్చి 13 : మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని అంగన్‌వాడీ సూపర్ వైజర్ వెంకాయమ్మ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు తృణధాన్యాలు, ఆకుకూరల్లో లభించే పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, పర్వీన్, పుష్ప, సరళ, నైమిషా, నిర్మల, దేవిక పాల్గొన్నారు.

త్రిపురారం : చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫరీదా బేగం సూచించారు. బుధవారం రాగడపలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆశ వర్కర్ నాగమణి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

మునుగోడు : కల్వకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు చిరుధాన్యాలపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రంగమ్మ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ంలు, ఆశ కార్యకర్తలు, హెల్పర్లు, కిశోరబాలికలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని అజిలాపురం, కొట్టాల, నామాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు పద్మ, యశోద పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

నీలగిరి/కొండమల్లేపల్లి, మార్చి 13 : మద్యానికి బానిసై భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదుతోపాటు రూ.5వేల జరిమానా విధిస్తూ నల్లగొండ ఫ్యామిలీ కోర్టు, మూడో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి దుర్గాప్రసాద్ బుధవారం తీర్పు ఇచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొండమల్లేపల్లి మండలం హర్యతండాకు చెందిన నేనావత్ తౌర్య రెండో కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లితండాకు చెందిన జటావత్ శ్రీనుతో 2009లో వివాహం చేశారు. వీరి జీవితం కొంతకాలం సాఫీగా సాగింది. వీరికి కుమారుడు ఉన్నాడు. కొంతకాలం తరువాత శ్రీను మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తిరుగుతూ తరుచూ భార్యతో గొడవ పడుతుండడంతో భరించలేక విజయ తల్లిగారి ఇంటికి వెళ్లి జీవనం సాగిస్తుంది. పలుమార్లు పంచాయితీ పెట్టినా శ్రీను వైఖరిలో మార్పు రాలేదు. ఈ క్రమంలో శ్రీను తన భార్యపై కక్ష పెంచుకొని అక్టోబర్ 31, 2021న హర్యాతండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన భార్యను పదునైన ఆయుధంతో విచక్షణా రహితంగా నరికి చంపాడు. దీనిపై నవంబర్ 1, 2021న మృతురాలి తండ్రి నేనావత్ తౌర్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అప్పటి విచారణ అధికారి వై.రవీందర్, ప్రస్తుత సీఐ ధనుంజయ, ఎస్‌హెచ్‌ఓ రామ్మూర్తి, ఏపీపీ జవహర్‌లాల్, సీడీఓ జగన్, ప్రవీణ్ కుమార్, లైసనింగ్ ఆఫీసర్స్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అభినందించారు.

లైబ్రేరియన్ భావనారుషికి ఓయూ డాక్టరేట్

నల్లగొండ సిటీ, మార్చి 13 : జిల్లాలోని కనగల్ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న గంజి భావనారుషికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ప్రభుత్వ పథకాలు-పౌర గ్రంథాలయాల పాత్ర'పై పరిశోధన అనే అంశంపై డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ ఎంఆర్ మురళీప్రసాద్ మార్గదర్శకంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు భావనారుషి తెలిపారు. ఆయనను బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శి మల్లయ్య, ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి, యాదగిరి అభినందించారు.

మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

● రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ క్లబ్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నీలగిరి, మార్చి 13 : మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు, మెప్మా ఆర్‌పీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుంచి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు రూ.500లు ఎల్పీజీ సిలిండర్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే రూ.5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. పట్టణంలో తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా 15 కాలనీలకు నీటి సరఫరా జరిగేలా రూ.2 కోట్లతో పెద్ద ట్యాంకులు నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. మహిళల్లో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్లగొండలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నిర్మించి నెలకు 200 నుంచి 300 మందికి టైలరింగ్‌లో శిక్షణతోపాటు 5వేల మందికి కుట్టుమిషన్లు ఇస్తామన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులను గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రవికుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నల్లగొండ క్లబ్ అభివృద్ధికి కృషి..

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలో 66 ఏండ్లుగా కొనసాగుతున్న నల్లగొండ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన క్లబ్ కార్యవర్గాన్ని ఆయన అభినందించి మాట్లాడారు. గత 15 ఏండ్లుగా క్లబ్ సెక్రటరీగా గోలి అమరేందర్‌రెడ్డి నేతృత్వంలో ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఫిలింనగర్, జూబ్లిహిల్స్ క్లబ్‌లతో అనుసంధానం చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీలు గోలి అమరేందర్‌రెడ్డి, వెంకటరమణ, ట్రెజరర్ ఊరుకొండ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ కాసర్ల వెంకట్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి , స్పోర్ట్స్ సెక్రటరీ బండా మోహన్‌రెడ్డి, కల్చరల్ సెక్రటరీ ఏసీ హెచ్ పుల్లరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి : అవుట్ సోర్సింగ్ ఉద్యోగ జేఏసీ జిల్లా కమిటీ క్యాలెండర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగయ్య, జిల్లా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి కళ్యాణి, ఉపాధ్యక్షుడు శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, మార్చి 13 : వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నల్లగొండ ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి సూచించారు. బుధవారం నల్లగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లెల్లో నీరు అందించే మోటర్లు కాలిపోతే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా షేడ్‌నెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ ముజీబుద్దీన్, ఏపీఓ స్ఫూర్తి, పంచాయతీ కార్యదర్శులు మహమూద్, రహీనా బేగం, సత్యనారాయణరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

చైర్మన్‌గా ఎన్నికైన యాదవరెడ్డికి నియమాకపత్రం అందజేస్తున్న జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్

గుర్రంపోడు, మార్చి 13 : గుర్రంపోడు పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకటయ్యపై అవిశ్వాసం నెగ్గింది. బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాసంలో 13 మంది డైరెక్టర్లకు 10 మంది హాజరై అవిశ్వానికి మద్దతుగా చేతులు ఎత్తారు. దాంతో ఎన్నికల అధికారి అవిశ్వాసం నెగ్గినట్లు తీర్మానం చేశారు. నూతన చైర్మన్‌గా చనమల్ల యాదవరెడ్డి, వైస్ చైర్మన్‌గా పామనగుండ్ల వెంకన్నను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో స్వపరిపాలన

ఉపాధ్యాయులైన విద్యార్థులు

చందంపేట, మార్చి 13 : మండలంలోని కంబాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ఉన్నతాధికారులుగా, రాజకీయ నాయకులుగా విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సత్యజ్యోతి, అలివేలు, నాగమణి, వెంకటమ్మ, బుచ్చమ్మ, మీనా పాల్గొన్నారు.

విద్యార్థులు రాజ్యాంగ విలువలు కాపాడాలి

● ఎంజీయూ పాలకమండలి మాజీ సభ్యుడు కృష్ణారెడ్డి

మాట్లాడుతున్న ఎంజీయూ పాలకమండలి మాజీ సభ్యుడు బోయపల్లి కృష్ణారెడ్డి

రామగిరి, మార్చి 13 : ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన అవసరం ఉన్నదని ఎంజీయూ పాలకమండలి మాజీ సభ్యుడు బోయపల్లి కృష్ణారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన యువ సంవాద్ భారత్ – 2047 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ బాధ్యతలు గుర్తెరిగి హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు దేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాలు చూపేలా పరిశోధనలు చేయాలని సూచించారు. ఎంజీయూ వీసీ ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరుగాలన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి.మద్దిలేటి, పీఓలు వగ్గు సైదులు, నీలకంఠం శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటర్లు పాల్గొన్నారు.

అవంతీపురంలో చోరీ

మిర్యాలగూడ రూరల్, మార్చి13 : తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని అవంతీపురంలో మంగళవారం చోటుచేసుకొంది. రూరల్ ఏఎస్ఐ ఉమాపతిరావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉప్పల శేఖర్ ఇంటికి తాళం వేసి పనికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం తొలగించి అందులోని రెండు తులాల బంగారు నగలు, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. బాధితుడు బుధవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రమేశ్ ప్రమాణ స్వీకారం

నల్లగొండ, మార్చి 12 : నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జూకూరి రమేశ్‌ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో చైర్మన్‌గా రమేశ్, వైస్ చైర్మన్‌గా జూలకంటి వెంకట్‌రెడ్డితోపాటు కమిటీ సభ్యులు స్థానిక మార్కెట్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీని మంత్రి వెంకట్‌రెడ్డితో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, గుమ్ముల మోహన్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ అభినందించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

నిడమనూరు, మార్చి 13 : మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, నాయకులు వెంకట్రాహుల్‌రెడ్డి, చినవీరయ్య, మాజీ సర్పంచ్ బాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మాచారి, ఎంపీటీసీ రాణీరమేశ్, నర్సింహాచారి, జ్ఞానేశ్వరాచారి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

హాలియా, మార్చి 13 : స్థానిక సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మూడు రోజులుగా అష్టబంధన, మహాలయ సంప్రోక్షణ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం సీతారాముల తిరుకల్యాణం జరిగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్‌రావు, అర్చకులు వెంకటాచార్యులు, రమణశర్మతోపాటు కాకునూరి నారాయణ, శ్రీనివాస్‌గుప్తా, వెంకట్రామయ్య, భక్తులు పాల్గొన్నారు.

రూ.31.55 లక్షలు పలికిన కట్టంగూర్ పశువుల సంత

కట్టంగూర్, మార్చి 13 : కట్టంగూర్ పశువుల సంత వేలాన్ని బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు, ఎంపీఓ సన్ని అబ్రహాం ఆధ్వర్యంలో నిర్వహించారు. కట్టంగూర్‌కు చెందిన చెరుకు లింగయ్య రూ.31.55 లక్షలకు వేలాన్ని దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ తెలిపారు. కార్యక్రమంలో యాదయ్య, ఉత్తరయ్య, లక్ష్మయ్య, జానకిరాములు, సత్తయ్య, వెంకన్న, శ్రీను, బాలచందర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

మిర్యాలగూడ రూరల్, మార్చి13 : ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి దుర్గారమాదేవి తెలిపారు. బుధవారం ఆలగడప పశు వైద్యాశాలలో విలేకరుల సమావేశంలో టీకాల షెడ్యూల్‌ను వెల్లడించారు. గ్రామాల వారీగా పశువుల యజమానులు ఉదయం 10 గంటల వరకు ఆయా తేదీల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఊట్లపల్లిలో కబడ్డీ పోటీలు..

మిర్యాలగూడ రూరల్, మార్చి13 : మండలంలోని ఊట్లపల్లిలో ఈ నెల 15 నుంచి మూడు రోజులపాటు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9705837021, 9100892058 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలను ఆయా తేదీల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు రూ.లక్ష విలువైన బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

దర్వేశిపురం హుండీకి రూ.23.16 లక్షల ఆదాయం

నల్లగొండ సిటీ, మార్చి 13 : దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీలో భక్తులు వేసిన కానుకలను ఆలయ ఈఓ జయరామయ్య, చైర్మన్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. రూ.23,16,959 ఆదాయం వచ్చినట్లు ఈఓ వెల్లడించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, చంద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దంపతులు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మార్చి 13 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని రామచంద్రగూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయం, 54 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ రెండో స్లాబు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయం, స్వామివారి విగ్రహం నియోజకవర్గ ప్రజలకు ఆధ్యాత్మికత, శాంతిని కలుగజేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గొంగిడి సైదిరెడ్డి, ఉదయ్‌భాస్కర్, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

సాగర్ ఎర్త్ డ్యాం దిగువన మంటలు

● అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక, ఎన్నెస్పీ సిబ్బంది

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నందికొండ, మార్చి 13 : సాగర్ ఎడమ ఎర్త్ డ్యాం దిగువన బుధవారం మంటలు చేలరేగాయి. హిల్‌కాలనీ ముత్యాలమ్మ ఆలయం సమీపంలోని ఎర్త్ డ్యాం సెక్యూరిటీ గోడ సమీపంలో మంటలు చెలరేగి క్రమంగా ఎర్త్ డ్యాం వైపు విస్తరించాయి. అధికారులు అప్రమత్తమై ఫైర్, ఎన్నెస్పీ సిబ్బంది మంటలు వ్యాపించకుండా వాటర్ ట్యాంక్‌తో నీటిని చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. దాంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

సబ్సిడీ గ్యాస్ సమస్యలను అధిగమించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, మార్చి 13 : మహాలక్ష్మి పథకం కింద అందించే సబ్సిడీ సిలిండర్‌లో సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో సబ్సిడీ గ్యాస్ పొందే వినియోగదారుల సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించే విషయమై పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్‌మెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ గ్యాస్ పొందేందుకు వినియోగదారులు పూర్తి వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉండగా డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్డేట్ కాకపోవడం, ఈకేవైసీ, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయకపోవడం వంటి కారణాలతో డేటా అప్‌డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని గ్యాస్ డీలర్లకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ నాగేశ్వర్‌రావు, డిప్యూటీ తాసీల్దార్ విజయ, సివిల్ సప్లయ్ సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

● డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, మార్చి 13 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రాజశేఖర్‌రాజు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోగానీ, సమావేశాల్లోగానీ పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినట్లయితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. టూటౌన్ సీఐ నాగార్జున పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి భూమిపూజ

మాడ్గులపల్లి, మార్చి 13 : మండలంలోని భీమనపల్లి గ్రామ ఆవాస గ్రామమైన చర్లగూడెంలో రామాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పోకల రాజు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా